# రెండు జీవాలు

గొడవర్తి భాస్కరశర్మ

ఊళ్లో అందరిలోనూ కాస్తో - కూస్తో — గౌరమున్న వ్యక్తి రామశాస్త్రిగారు. తెల్లవారితే ఈయన అవసరములేని వాడంటూ లేడు. అందులోనూ యాజ్ఞీకుడు. పండుగులనీ, పబ్బాలనీ, మంచికీ, చెడ్డకీ అన్నింటికి ఈయున్నే పిలుస్తుంటారు.

రామశాస్త్రిగారు పెద్దపండిత కుటుంబంలో పుట్టారు. పెద్దవారు స్వాహా చేశాయగా మిగిలిన ఆ 0 ఎకరాల పల్లపుభూమి, 5 ఎకరాలతోట మాత్రం మిగిలున్నాయి ఈయన హయాం వచ్చేటప్పటికి.

ఏ ఒడుదుడుకులూ లేకుండగా గౌరవంగా వూరికి పెద్దవాడుగావుంటూ రోజులు, సంవత్సరాలు గెంటుకొస్తున్నాడు.

భార్యఅంటే యిష్టంగావుండదు వూరి మునలమ్మలు చెప్పుకోవడం అందుకు నిదర్శనంగా అస్తమానమూ కొట్టడం తిట్టడం చేస్తూండేవాడు.

అస్తమానమూ ఆ కొబ్బరితోటలోనే ఏ అరక కట్టించడమో ఏ మోట లాగించడమో చేస్తూ అక్కడే ఎగలూ రాత్రీ అనకుండా ఉంటుండేవాడు.

ఊళ్లోవారందరూ రామశాస్త్రి కష్టపడి వ్యవసాయం చేయిస్తాడని, మంచి సంపాదనపరుడని అస్తమానమూ చెప్పుకుంటుండేవారు.

ఆ కొబ్బరితోటనో కాపలాకోసమనీ, చాకిరీకనీ, సుబ్బడిచేత మకాం పెట్టించాడు.

సుబ్బడు మంచి పనివాడు. కులానికితక్కువవాడయినా గౌరవముగా బ్రతుకుతున్నాడు.

సుబ్బడు మంచికి సాయం భార్య వెంకి మంచిపనిచేస్తుంది. పెద్దింటిపిల్లలాగా, తెల్లగా అందంగా ఉంటుంది. చురుకైందికూడాను.

ప్రతిరోజూ ఉదయం ఏకడుగుకోసమనో చిట్టుకోసమనో వెంకి వూళ్లోకివస్తుండేది

ఈడుకి చిన్నది, అందానికి పెద్దదిగావుంటే వెంకిని చూసేటప్పటికి వీధిలోతిరిగే ప్రతీగడేకార మనిషికళ్ళబరువు ఒక్కసారిగా వెంకిమీద పడేవి వారు

పాపం మొఖంముడుచుకుని వెనక్కైనాతిరిగి చూడకుండా వెళ్ళిపోతుండేది.

ఎక్కడవిన్నా-ఏంచెప్పుకుంటున్నా రామశాస్త్రి గారు యాజ్ఞీకంచేయించిన బాపతుబియ్యం, కూరనార పట్టుకురావడంలేదనీ వస్తూ-వస్తూ తోట్లోనే వెంకికి యిచ్చేస్తున్నాడని ఏమేమో చెప్పుకుంటుండేవారు,

ఆ మాటలు వింటుంటే-అయ్యో-పాపం— పండితుడు ఈయన్నే ఇల్లాగంటున్నా రేమిటని ఎంతో బాధగా ఉంటుండేది.

అయినా ఏంచేస్తాం మనమాట లెఖచేసేవారెవరు కుత్తాళ్ళం అనుకుని మ్హాలో మేము రక్కుకుని, కొట్టుకుని-రామశాస్త్రి మంచివాడంటే కాదని, అవునని మాలో మేము తేకలేసుకుంటుండేవాళ్లం

ఒకరోజు సాయంత్రం పెద్దపనున్న వాడిలాగ విశ్వేశ్వరరావువచ్చి నన్ను కేకేశాడు

ఏమిటో విశేషమని వెళ్లాను.

ఆమాట వింటూంటే నాకేదో అవమానము తగిలింది

అయినా పెద్దవాడనే గౌరవముతో "నేనేంటండీ రామశాస్త్రిగారూ" అన్నాను.

కొంటెమూక విశ్వేశ్వరరావూ మిగిలినవాళ్లూ ఒక్కసారిగా ఫక్కుమని పెద్దగా నవ్వారు.

ఆ నవ్వుకు రామశాస్త్రి మరీకుంగిపోయాడు

గాలినిదూసుకొని ఆ నవ్వు మోటకొడుతున్న సుబ్బన్నని గిలిగింతలు పెట్టింది.

అంతవరకూ ఆ వ్యవసాయ ప్రపంచంలో అసలు ప్రపంచాన్నే మరిచి పని చేస్తున్న సుబ్బడు తలెత్తి కారుతున్న చెమట బిందువుల్ని తుడుచుకుంటూ మా దగ్గరికి వచ్చాడు

రామశాస్త్రిగారు ఏదో కామందుహోదాలో సుబ్బడిని ఏదో అనబోతున్నాడు. అంతలోనే మేమందరమూ మాదారిని మేము పువ్వులు పంచుకోడానికి గుళ్లోకి చేరుకున్నాము. మెల్లిగా సాయంత్రానికి యిండ్లకి చేరుకున్నాము.

ఎందుకో నాకే తెలియదు యింతవరకూ రామశాస్త్రిగారంటే వున్న గౌరవమంతా, నాలో సన్నగిల్లింది.

నాడు వెంకిరవ్విం గురేస్ దృశ్యాన్ని కళ్లారా చూసినప్పటినుంచీ—

కాఫీహోటలులో గణపతి మందిరంలో. స్నానాల రేవువద్ద, సభలరావి చెట్టుదగ్గర ఎక్కడికి వెళ్లినా ఏమాటవిన్నా— యిదేకద వెధగాదవ.

తోక తక్కువగాని, కోతిలాంటివాడు విశ్వేశ్వరావు. అప్పుడే ప్రతిచోట పెద్ద ఘన కార్యంలాగ ప్రచారం చేశాడు— ఓట్లు ప్రచారంలా.

ప్రతివారు నన్నే అడుగుతూంటే నా స్త్రీమాత్రం దాగుతుందా ? నాఎన్నముందరే దండకం వల్లిస్తూంటే-

ఆవిధంగా రామశాస్త్రిగారంటే ఒక అనుమానం ప్రతివాని హృదయంలోనూ గట్టిగా నాటుకపోయింది. అందులోనూ పల్లెటూరు-ఆ అమ్మ - ఈ అమ్మ, చెరువులదగ్గరా, నూతుల దగ్గరా బుగ్గలు నొక్కుకుంటూ ఆదే పనిగా చెప్పుకొంటూంటే- అందరికీ తెలియకేం చేస్తుంది

ఎవరివిషయమో ఎందుకు- ఎవరెన్నిచెప్పినా- నేను నమ్మేనేమిటి రామశాస్త్రి తప్పుచేశాడంటే -

ఆల్లాంటిది పువ్వులపేరుతో నా కంటేపడ్డారు. ఆ రోజునుండే నాకు అసహ్యంకూడా ఎక్కువైంది.

ప్రతి రైతు రామశాస్త్రిమీద ఒక కన్ను పడేసి ఏదో వంకపెట్టుకొని తోటగట్లంపట వెడుతూ అన్నీ కనిపెడుతూనే ఉన్నారు అందులోనూ ప్రతిరోజూ ఊళ్ళో వచ్చే వెంకి ఊళ్ళోకి రావడము కూడా మానుకొంది.

అవి వరదరోజులు - నీరు నిండుగా చూడడానికి ఎంతో ఆనందంగా వుంది.

వరదమూలంగా, ఎక్కడో ఆగవలసిన పడవలు వూరి నానుకొనియున్న ఎడ్లకాలవ వంతెనవద్దకు వచ్చి నిలబడి వాటి ఎగుమతి, దిగుమతి కార్యక్రమం అవి కొనసాగించుకొంటున్నాయి

ఒకమూల కేకలేస్తూనే ఉన్నారు పడవ్వాళ్లు. నీరు నిండుగా ఉందనీ పడవ ఎక్కవద్దనీ-

వృద్ధాప్యము అనే ధీమాతో పెద్దవాళ్ల లెక్క చెయ్యకుండా- మొత్తంమీద ఎక్కి, చిన్నతనపు చేష్టలు చేస్తూ- మొత్తంమీద 2, 3 గంటలు ఆ నిండు గంగామతల్లిదగ్గరే, ఆప్రకృతి సౌందర్యంతోనే ఆడుకుని మెల్లిగా తిరిగి దారిపొడుగునా చిలిపి అల్లరులు చేస్తూ - మొత్తంమీద వూరిలోపలికి ప్రవేశించాం.

ఇంకా 100 గజాలదూరం ముందో లేదో — ఆ సభల రావిచెట్టు. తలెత్తి చూశాను, నిజంగా పెద్ద తీర్థంలాగ జనం మూగి యున్నారు -

అన్నాడు పంద రూపాయలు ఒక చేతిలోవి యింకో చేతిలోకి మారుస్తూ కులపెద్ద రామన్న.

'చాలా బాగావుంది రామన్నతాత సిన్న' అని సెకెండ్ చేశారు ప్రక్కవారు రామశాస్త్రి, వెంకన్నగారు వారిలోవారు గుసగుసలు పడుతూ యింటి ముఖం పట్టారు

అంతవరకు లోలోపల ఏడుస్తూ, కుమిలి పోతూవున్న వెంకి తలెత్తి భోరున ఏడుస్తూ, 'రామన్నతాతా నేను ఏమీ ఎరుగను నువ్వే నన్ను యిల్లాగంటే మాకు యింకెక్కడుంది న్యాయం. తాతా నన్ను బలవంతంగా, ఆ గడ్డిమేటి వెన కాల ఏదో అల్లరి చేయబోయాడు, ఎంత విడిపించుకొన్నా విడకపోతే తిట్టి చివరికి ఎల్లాగో విడిపించుకు పరిగెత్తుకుని పాకలో పడ్డాను అని ఎంతో ఏడుస్తూ ప్రాధేయపడింది. కాళ్ళమీద పడింది.

కాని ఎంత మొత్తుకున్నా ఆ యినుప హృదయం కరగలేదు న్యాయాన్ని అయినా విచారిద్దామనే వూహ తట్టలేదు. నిజమే ఆ పంద రూపాయలముందర ఈ ఏడ్పులు, న్యాయం, మంచీ చెడ్డా అన్నీ మూసుకుపోయాయి.

వెంకి భర్తకాళ్ళమీద పడింది

నన్ను నమ్ము నేను యేపాపం ఎరుగను. భూచేవితోడు." వెంకి భర్త కాళ్ళను చుట్టేయికుని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

సుబ్బడు స్తంభించిపోయాడు. నిజంపునా పిచ్చైపోయాడు. నిర్జీవ ప్రతిమలా నిల్చున్నాడు.

ఇలాంటి భయంకర ఘట్టం తన కళ్ళ పడు తుందని సుబ్బడు కలలోకూడా అనుకోలేదు.

సుబ్బడు నమ్మలేకపోతున్నాడు. ఏదో పీడ కలలో చిక్కుకున్నట్టు బాధ పడుతున్నాడు వెంకి అతని పాదాల్ని కన్నీళ్ళతో తడుపుతోంది.

సుబ్బడు అలా నిర్జీవ ప్రతిమలా ముందుని శూన్యంలోకి చూస్తున్నాడు.

ఇప్పుడు సుబ్బ దనలు ఈ లోకంలోనే లేడు. తనచుట్టూ ఇప్పు డెవరూ కనపడ్డంలేదు ఏవో జ్ఞాపకాలు. మధురమైన సన్నివేశాలు వెయ్యి జన్మలెత్తినా మరచిపోలేడు. వెంకి, తనూ, చెయ్యీ చెయ్యీ పట్టుకుని నడుస్తున్నారు చుట్టూ పిండారబోసినట్టు వెన్నెల.

'ఎంకి, నా ఎంకి', సుబ్బడు పాడుతున్నాడు. నృత్యం చేస్తున్నాడు.

"చాల్లే సరసం" ఎంకి మూతిముడుచుకుని కళ్ళల్లోంచి నవ్వుతోంది

"ఐతే ఎంకీ మన పెళ్లెప్పుడూ ?" సుబ్బడు పాట ఆపి వెంకి ముఖాన్ని అరచేతుల్లో పెట్టు కుని అడిగాడు.

అరచేతిలో వెంకి ముఖం చంద్రబింబంలా మెరుస్తోంది వెన్నెట్లో సీళ్ళలా తళతళ్లాడు తోంది

"ఇప్పుడే" అంది వెంకి.

'నిజంగానా'! అన్నాడు సుబ్బడు. అప్పుడూ నమ్మలేకపోయాడు. వెంకిముందు తనెక్కడ ?

మళ్లీ 'నిజంగానా' అన్నాడు. వెంకి సుబ్బ డిని కౌగిలించుకుంది. సుబ్బడు మైమరచి పోయాడు సుబ్బడు అప్పుడూ అక్కడలేడు. ఏ స్వర్గసీమల్లోనో విహరించాడు. వెంకీ, తనూ తప్ప ఆ ప్రపంచంలో ఎవరూ లేరు.

మళ్లీ ఇప్పుడూ అదే దృశ్యం. కాకపోతే అప్పుడు వెంకి పువ్వులు వికసిస్తూన్నట్టునవ్వింది. ఇప్పుడు వెంకి భూన భోంతరాళాలు బ్రద్దలౌ తున్నట్టు ఏడుస్తోంది ప్రపంచం గిరగిరా తిరుగుతూన్నట్టు అనిపించింది ఒక్కసారే లక్ష తుపాకులు పేస్తున్న ట్టనిపించింది.

సుబ్బడు భయపడిపోయాడు.

మళ్ళా అగతంలోకే వెళిపోదామనుకున్నాడు. మరణానైనా ఆహ్వానిస్తాడుగాని ఈ భయంకర ఘట్టాన్ని ఆహ్వానించడు వెంకిని విడిచి తను ఉండడు. తనకు తానే సాక్షి.

"నేను ఏ పాపం యెరుగను, నన్ను నమ్ము" సుబ్బడు ఉలిక్కిపడ్డాడు. మళ్ళీ వాస్తవంలోకి వచ్చాడు. 'లే వెంకీ, లే' అంటూ నేలమీద పడి ఏడుస్తూన్న భార్యని లేవదీసి కళ్ళకు అడ్డుపడు తున్న పెంపుడు కుక్కను అవతలకి నెట్టుకుంటూ పాకలోకి వెళిపోయాడు.

అరుణ కాంతులతో మెల్లిగా అస్తమయ భానుడు అస్తమించాడు. రాత్రికూడా పడింది. పగలంతా నిందలతోను తిట్లతోను ఎంతో బాధ పడ్డ వెంకి, వెంకితోపాటు సుబ్బడూ యిద్దరూ ఒకరితో ఒకరు, తెల్లవారితే ఎవరి ముఖం చూస్తాం, ఏపంచని చేరుతాం ఎవరు దిక్కు. ఇవి న్యాయానికి రోజులుకావు ఇంత ధనముంటే చాలు యెన్ని అన్యాయాలు చేసినా, యెన్ని కొంపలు తగులబెట్టినా గౌరవముంది యింక మనకా వున్నదల్లా ఏమయ్యో, ఏ గొయ్యో తప్ప దిక్కులేదు అంటూ అప్రయత్నంగా ప్రపంచాన్ని మరచి నిద్దరపోతారు పాపం ఆ నిరపరాధులు,

ఇక తెల్లవారడానికి సరిగా నాలుగు గంటల టయిం వుంటుంది యింత క్రితము యెప్పుడూ సుబ్బన్న ఈ సమయానికి లేచి తోటపనులు చక్కబెట్టుకొనేవాడు కాని యీ రోజున ఆ ఆలోచనలేదు. అసలు ఆ దృష్టేలేదు. తెల్లవారితే యెల్లాగ ప్రజల ముఖాలు చూడడం అనేదే ప్రశ్న. ఆ ప్రశ్న ప్రశ్నించుకునే జవాబుకోసం యెదురుచూస్తూ అనుకోకుండా యిద్దరూ నిద్దరపోయారు. కాని

ఇక తెల్లవారుతుందనగా ప్రపంచాన్ని మరచి నిద్రపోతూన్న యిద్దరినీ లేపడంకోసమే అన్నట్లుగా పెంపుడుకోడి కొక్కురో....కో అని కూస్తుంది. కోడికూతను విని సుబ్బన్న కుక్క మొరుగుతుంది ఆ ధ్వనికి వెంకి, సుబ్బన్నలు ఉలిక్కిపడి లేస్తారు. ఒకరి ముఖంకేసి ఒకరు చూసుకుంటారు. తిరిగి కోడి కూస్తుంది. అప్పటికి తెలుస్తుంది వెంకికి యెవరి ముఖం చూడడం యెక్కడుండడం అని. తక్షణం పాకలోంచి యివతలకు వస్తుంది వెంకి వెంకినిచూసి తోకాడిస్తూ దగ్గరి కొస్తుంది పెంపుడుకుక్క. మీకు దిక్కు నేనున్నా నన్నట్లుగా,

అల్లాగే నడచి తోటమధ్యనున్న మోటనూతిలో ఉరుకుతుంది. పెద్ద చప్పుడు అవుతుంది ఆ ధ్వని ఇంట్లోవున్న సుబ్బన్నకి వినపడుతుంది

అంతే సుబ్బన్నకూడా గబగబా పరుగెత్తుకొని నూతిదగ్గర వెడతాడు చూస్తే వెంకి నీటిలో కొట్టుకొంటూంది

వెంకీ మొగవాడినైయుండి "యెక్కడుండడం యెవరు దిక్కు" అన్న ప్రశ్నకు సమాధానము చెప్పలేకపోయిన అసమర్థుడ్ని కాని నువ్వు చూపించావు దారి. నువ్వు చెప్పావు మన ఉమ్మడి ప్రశ్నకు సమాధానం అంటూ సుబ్బన్న కూడా అనూతిలోదూకుతాడు. అలా యెంతోసేపు ఆ నిండుయౌవ్వన జీవాలు గిలగిలా కొట్టుకొని చివరికి ప్రాణాలు విడసారు తిరిగి శాశ్వత నిద్రపోతారు,

నూతిపద్దకు పెంపుడుకుక్క చేరి అరుస్తుంది. నూతిమీద కోడి కొక్కురోకో అని కూస్తుంది. అరుణ కిరణాలతో అస్తమించిన భానుడు తిరిగి వెండికిరణాలతో ఉదయించి నిద్రపోతూన్న ప్రజలని మేల్కొలిపి ఆప్యాయంగా సంఘానికి బలియైన నిండుజీవాల చావు కబురుని చల్లగా అందచేస్తాడు అంతే,

